# లోకసభ ఎన్నికల కోసం కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీనెంబర్ ఏర్పాటు : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త**

లోకసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగ టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ప్రజల, ఓటర్ల సౌకర్యం కోసం ప్రత్యేకంగ 1800 425 2050 టోల్ ఫ్రీనెంబరు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో 24గంటల పాటు పనిచేసే విధంగ ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యం, ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీనెంబరుకు ఆ ఫోన్ చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు డబ్బుల తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురిచేసినట్లు ఎవరైనా గుర్తించినట్లైతే వెంటనే టోల్‌ఫ్రీనెంబరుకు సమాచారం అందించవచ్చన్నారు.దీనికి సంబంధించి వివరాలను గోప్యంగ ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# నేటి నుంచి అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ఘట్‌కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలో నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయ విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభ ం కానున్నాయి. ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే ప్రతిష్టా పూజ కార్యక్రమాల నిర్వహణకు ఆలయ కమిటీ అవసరమైన ఏర్పాట్లు చేసింది. గురువారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, దీక్షాధారణ, మూర్తి సంస్కారము, మంటప దేవతా ఆవాహన, సాయంత్రం యాగశాల ప్రవేశంచ మంటప దేవతా పూజలు, ప్రతిష్టామూర్తుల ఊరేగి ంపు, అగ్నిప్రతిష్ట, జలాధివాసము, స్థాపిత యాగశాల హరతి, దేవతా హవనము, 29న ఉదయం మంటప దేవత పూజలు, మూలమంత్ర హవనము, స్థాపిత దేవతాపూజలు, ద్వాత్రింశత్ (32) కలశస్నపనము, ధాన్యాధివాసము, సాయంత్రం స్థాపిత దేవతాహవనము, మంటప పూజలు, శయ్యాధివాసము, పుష్పాధివాసము, ఫలాధివాసము, హరతి, మంత్రపుష్పం, 30న శనివారం ఉదయం 7 గంటలకు మంటపు పూజలు, స్థాపిత దేవతాహవనము, గర్తన్యాసము, యంత్రప్రతిష్ట, మూర్తిప్రతిష్ట, మధ్యాహ ్నం 1 గంటకు అన్నదా నం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యంలో పాల్గొనాలని తెలిపింది.

# కొడంగల్‌లో ఓటుహక్కు వినియోగించుకోనున్న సీఎం

**ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్,ఎస్పీ**

**కొడంగల్,మార్చి27 ప్రభాతవార్త** మహబుబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి, టీపీసీసీ అద్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి కొడంగల్ లో ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఇదివరకే సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్-అఫిషియో హోదాలో ఓటరుగా తన పేరును నమోదు చేసుకున్నారు.అందులో భాగంగా గురువారం సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేరుకొని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తన ఓటుహక్కును వినియోగించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలో 56 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.ఇదిలావుండగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంభందించి అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి కొడంగల్‌లో పర్యటించి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్**



ఉపాధ్యాయుడు మారుతిని సన్మానిస్తున్న బీసీ కమిషన్‌సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్

**వికారాబాద్,మార్చి 27, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దేశ భవిష్యత్తు తరగదిలో తీర్చి దిద్దే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని బీసీ కమీషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. గురువారం పట్టణంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లోల్ లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కె.మారుతి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాద్యాయ వృత్తికి న్యాయం చేస్తూ సామాజిక, తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలలో మారుతి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. ఆయన పదవీ విరమణ తరువాత సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ సంతోషకర జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ముందుంటుందని, ఈ సంఘం లో సభ్యులుగా, పలు పదవులను నిర్వర్థిస్తూ ఎనలేని సేవలు మారుతి చేశారన్నారు. మారుతి పదవి విరమణ కార్యక్రమం వారి తల్లిదండ్రుల కళ్ళ ముందు జరగడం అదృష్టదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకెశవరెడ్డి. వికారాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడాల చంద్రశేఖర్, అమరనాథ్, వివిద మండలాల బాధ్యులు, వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలఎ మెంట్ ఫోరం అధ్యక్షులు కె.శ్రీనివాస్, దేవదాస్, శాతవాహన సంఘం నాయకులు కేసారం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు మారుతిని ఘనంగా సన్మానించారు.

# నీటిఎద్దడి కలుగకుండా చర్యలు చేపట్టాలి

**ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జ్యోతి**



రాజబొల్లారం గ్రామంలో నీటి వినియోగ వివరాలను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జ్యోతి

**మేడ్చల్, మార్చి 27. ప్రభాతవార్త :** వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జ్యోతి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామాన్ని బుధవారం అధికారులు సందర్శించి నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించారు. అందుబాటులో ఉన్న బోర్లను ఈ వేసవిలోని అత్యవసర సమయాల్లో వాడుకునే విదంగా సిద్దం చేసుకోవాలని తెలిపారు. ఏరోజుకారోజు నీటి సరఫరాను పరిశీలించి సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మహేందర్‌రావు, ఏఈ వసుధ,పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు : ఎస్ఐ గిరి

**పెద్దేముల్, మార్చి 27, ప్రభాతవార్త** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ శివారులో రెండు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతిపత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున వాటిని పట్టుకొని పెద్దేముల్ తహసిల్దార్‌కు అప్ప గించ డమైనదని ఎస్ఐ తెలిపారు. అనుమతులులేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారైన ఉపేక్షించేదిలేదని ఎస్ఐ హెచ్చరించారు.





సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎల్బీనగర్, మేడ్చల్, కూకట్‌పల్లి, కత్భుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

# మల్కాజిగిరిలో మరోసారి ఘన విజయం సాధించాలి

## టిఆర్‌ఎస్, బిజెపిల అడ్రస్ గల్లంతవ్వాలి : సిఎం రేవంత్‌రెడ్డి

**చేవెళ్ల, మార్చి 27 ప్రభాతవార్త** మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో గతంలో తనను గెలిపించిన మెజార్టీ కంటే భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించి పార్టీ జెండా మరో మారు ఎగురవేయాలని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్‌పట్నం మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ మేడ్చల్ కుత్భుల్లాపూర్ కూకట్పల్లి నియోజకవర్గాలకు చెందిన బిఆర్‌ఎస్ టిడిపి ప్రజారాజ్యం పార్టీతో పాటు భారీగా కమ్మ సంఘం నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వందల మంది నాయకులు కార్యకర్తలకు సిఎం రేవంత్‌రెడ్డి ఓపికగా కాంగ్రెస్ పార్టీ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ తిరుగలేని శక్తిగా దూసుకుపోతుందని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అదికారాన్ని కోల్పోయిన బిఆర్ ఎస్ పార్టీలకు మల్కాజిగిరిలో ఉనికి లేకుండా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికుట్రలు కుతంత్రాలు ప్రజలను మభ్యపేట్టే చర్యలకు పాల్పడ్డ బిజెపి బిఆర్‌ఎస్ పార్టీలు రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలువలేవని ఆయన అన్నారు. ప్రజలుసైతం ఉనికి లేకుండా పోయే పార్టీలకు ఓట్లు వేస బదులు గ్యారెంటీగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను బలపరచాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణప్రసాద్, తెలంగాణ కమ్మ సంఘం నాయకులు బి. రవిశం కర్, అరికెపూడి ప్రసాద్ (మేడ్చల్) బోడు వెంకటేష్‌యాదవ్ (కుత్భుల్లాపూర్), మాజీ కార్పోరేటర్లు శాలిని, పావనిరెడ్డి, రమణారెడ్డి మాజీ ఎంపిపి సి దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు ఎంతో విలువైనది

## జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి



5కే రన్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్ఐ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి అన్నారు. బుదవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ పార్ శూర్ నినాదంతో పట్టణంలోని ఎన్కెపల్లి చౌరాస్త నుంచి ఆలంపల్లి చౌరాస్తా వరకు ఏర్పాటు చేసిన 5కే రన్‌ను జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి జెండాఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐ ఓట్ పార్ శూర్ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల కోసం ఓటరుకార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇంటిలో గాని, పక్క ఇంటిలో ఎవరైప అక్కాతమ్ముళ్ళు, అక్కాచెల్లెల్లు ఎవరు ఉన్న 18 సంవత్సరాలు నిండిన వారినిఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్లమెంటు ఎన్నికలలో జిల్లాలో 80 శాతము ఓటింగ్ పెరిగేలా అందకు ఓటు హక్కుపై అవగాహన కలిపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఓటు అమూల్యమైనదని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా మే 13న వినియోగించుకోవాలని అన్నారు. ఎంపిలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకు లోంగకుండా ఓటు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎంఎ సత్తార్, డిఎస్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులేకుండా చర్యలు తీసుకోవాలి

## వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

**కొడంగల్,మార్చి27,ప్రభాతవార్త :** ప్రజలకు త్రాగునీటి కోసం ఇబ్బందులు లేకుండా మి షన్‌భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేదేశించారు.బుధవారం కొడంగల్ నియోజకవర్గం పరిధిలో త్రాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులతో కడ ప్రత్యేక అధికారి కార్యలయంలో సమీక్ష నిర్వహించారు.త్రాగునీటి సరఫరా విషయంపై బోర్‌వెల్స్,చేతిపంపుల గురించి అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.పనిచేయాని చేతిపంపులు,బోర్‌వెల్స్‌ను శనివారం వరకు మరమత్తుల పనులను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందించే త్రాగునీటి విషయంలో ఆలసత్వం వహించినట్లైతే అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరాలో సమస్య వచ్చి నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకోవాలని అయన సూచించారు.

**శాసనమండలి ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి**

బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయం అవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంను కలెక్టర్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పరిశీలించారు.కొడంగల్ నియోజకవర్గం పరిధిలో 56మంది ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లుఅయన తెలిపారు.ఓటరు జాబితాలోని పేర్లను సరిచూసుకోని ఓటరును పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశం కల్పించాలని అధికారులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,తాండూర్ ఆర్డీఓ శ్రీనివాసురావు,మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ అంజనేయులు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు బాబు,శ్రీనివాస్,నాగేశ్వరావు,తహసీల్దార్ విజయ్,ఎంపిడిఓ ఉషశ్రీ,మిషన్ భగీరథ ఏఈలు పాల్గోన్నారు.



పోలింగ్ కేంద్రంను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

# హరితహారం కార్యక్రమానికి సరిపడ మొక్కలను పెంచాలి : డీఆర్‌డీఓ పిడీ

**మేడ్చల్, మార్చి 27. ప్రభాతవార్త :** రాబోయే వర్షాకాలంలో గ్రామాల్లో మొక్కలు నాటేందుకు సరిపడ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని డీఆర్‌డీఓ పిడి సాంబశివరావు అన్నారు. మేడ్చల్ మండలంలోని పూడూర్, రాయిలాపూర్, రాజబొ ల్లారం గ్రామాల్లో సందర్శించిన ఆయన హరితహారం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరిగేందుకు బిడ్స్‌ను సక్రమంగా తయారు చేసుకోవాలని సూచించారు. మొక్కల కొరత రాకుండా గ్రామానికి సరిపడే విదంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీఓ వినూత్న, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



పూడూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ పిడి సాంబశివరావు





రికార్డుకు నమోదు కాని క్లీనిక్‌లను సీజ్ చేస్తున్న రఘునాధస్వామి, పాల్గొన్న అధికారుల బృందం, క్లీనిక్‌లో రికార్డును తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ, వైద్యాధికారులు

# జిల్లాలో అక్రమంగా నడుస్తున్న రెండు క్లీనిక్‌ల సీజ్ : డిఎంఅండ్‌హెచ్ఓ

**మరో క్లీనిక్‌కు నోటీసుల జారీ .. ఉప్పల్‌లో, చిలుకానగర్‌లో ఆకస్మిక దాడులు .. తనిఖీలు చేసిన అధికారుల బృందం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిదిలో ఉన్న శ్రీమణికంఠ హెల్త్ కేర్ అండ్ క్లీనిక్ ఉప్పల్‌ను, శ్రీరాజు ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్ చిలుకానగర్‌ను (రెండు క్లీనిక్‌లను) సీజ్ చేసినట్లు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి తెలిపారు. అదే విధంగ మహాలక్ష్మి క్లీనిక్ చిలుకానగర్ కూడ నోటీసులు జారీ చేయటం జరిగిందన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆయా క్లీనిక్‌లను సందర్శించి రికార్డులను పరిశీలించి రికార్డుకు నమోదు కాని వాటిగ గుర్తించి వాటిని సీజ్ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్స్ చేసిన సిఫారసుల ఆధారంగ బుధవారం దాడులు నిర్వహించి వాటిని పరిశీలించి తనిఖీలు చేసి సీజ్ చేశామన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, కీసర డివిజన్ వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రామ్‌జిల్లా అధికారి గీత ప్రసాద్, వారి బృందంతో కలిసి నమోదు కాని పాలీ క్లీనిక్‌లను, ఆసుపత్రులను ఆకస్మికంగ తనిఖీలు చేశామన్నారు. తనిఖీల్లో భాగంగ క్లీనిక్‌లలో దొరికిన వైద్య పరికరాల ఆధారంగ పలు వాటిని పరిశీలించటం జరిగిందన్నారు. యాజమాన్యం అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది లేకుండ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఆసుపత్రులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రజలకు, అమాయ జనాలకు నష్టం కల్గిస్తుందన్నారు. చట్టవిరుద్దంగ క్లీనిక్‌లు నడుపుతున్నట్లు అర్హత లేని వైద్యులచే నమోదు లేకుండ చిన్న శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అనుమతి లేకుండ వైద్య నిపుణులు లేకుండ ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని గమనించటం జరిగిందన్నారు. దీంతో డిఎంఅండ్‌హెచ్ఓ బృందం,పోలీసు, రెవెన్యూ శాఖల అధికారుల సమక్షంలో ప్రజా ఆరోగ్యం శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పై తెలిపిన క్లీనిక్‌లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఏ ఆసుపత్రి అయినా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదే విధంగ సరైన దస్తావేజులు లేని మహాలక్ష్మి క్లీనిక్ చిలకనగర్ క్లినిక్ తెలంగాణ క్లీనికల్ ఎస్టాబ్లిష్ మెంట్ కింద నోటీసేలు జారీ చేసినట్లు తెలిపారు. దీనిలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాధస్వామితో పాటు డాక్టర్ సౌందర్య లత, వైద్యాధికారి పిహెచ్‌సి ఉప్పల్, డెమో అంజన్న, బి.ప్రకాశ్(ఎంపిహెచ్ఎస్(ఎం), పి.శ్రీనివాస్ (ఎంపిహెచ్ఎ (ఎం) తనిఖీల్లో పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**చేవెళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వరరెడ్డి వెల్లడి**



కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న చేవెళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వరరెడ్డి

**మొయినాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని చేవెళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అందుకే ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తెలిపారు. బుధవారం నాడు అజీజ్‌నగర్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేసిన పథకాలన్నింటిని ప్రతి గడపకు వివరిస్తూ ప్రజా ఆశీర్వాద సభను ఈ నెల 28 గురువారం శంషాబాద్‌లోని నర్కుడ గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి క్షేత్రం అమ్మపల్లి గుడి వద్ద ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి 20 గ్రామాలను తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సైనిక శక్తిగా మారి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోడిని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. పదేళ్లలో తెలంగాణను బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పులు పాలు చేయగా, అధికారం కోసం కాంగ్రెస్ వాగ్ధానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేసే లక్ష్యంగా పని చేయాలని ఆయన కార్యకర్తలకు హితవు పలికారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివా స్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్, యువ నాయకుడు వైభవ్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పరమేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ వెంకట్ రెడ్డి, బిజేవైఎం నాయకుడు శ్రీకాంత్, రవి యాదవ్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1న మండల సర్వసభ్య సమావేశం

**వికారాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** ఏప్రిల్ 1న మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని వికారాబాద్ మండల ఎంపిడివో వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల అధ్యక్షురాలు చంద్రకళ అధ్యక్షతన జరుగుతుందని ఈ సమావేశానికి కో ఆప్షన్ సభ్యులు స్పెషల్ ఆఫీసర్లు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని తెలిపారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు,గ్రామస్తులు

## మేడిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**యాచారం మార్చి27,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కరనత గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా జనరల్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 100మంది సినియర్ సిటిజన్స్,దివ్యాంగులను పరీక్షించి మందులను అందించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ఎన్ రెడ్డి ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా డాక్టర్స్,మేడిపల్లి నక్కర్త గ్రామ ఎంపిటిసి శివలిల రమేష్,పల్లె దవాఖాన మేడిపల్లి ఆఫీసర్ డాక్టర్ యశోద, ఎన్ఎంలు సుశీల,బుజ్జమ్మ,క్యాంప్ ఇన్చార్జీ శ్రీశైలం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకీ ఐఎన్‌టీయూసీ మద్దతు



రాష్ట్ర అధ్యక్షునితో వివిధ జిల్లాల ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే కాంగ్రేస్ పార్టీకీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మురహరి అన్నారు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఐఎన్‌టీయూసీ శ్రమిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐఎన్‌టీయూసీ విస్తృత స్థాయి సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. సమావేశానికీ రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరైనారు. ఈసందర్భంగా మురహరి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాల హయాంలో అనేక కార్మిక చట్టాలు పురుడుపోసుకున్నాయని, కార్మికుల హక్కులను కాపాడడంలో కాంగ్రేస్‌పార్టీ ముందుంటుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులకు తగిన గుర్తింపునిచ్చింది కాంగ్రేస్‌పార్టీనన్నారు. కార్మికుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కాంగ్రేస్‌పార్టీకే ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాల్లోని అభ్యర్థుల గెలుపుకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎల్కచేను సాయిబాబా, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్యారెడ్డి,బోరింగ్ శ్రీనివాసులు, నర్మదారెడ్డి, సైదులు, లక్ష్మణనాయక్, మాధవరెడ్డి బాలకృష్ణ, కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.

## మానవ అక్రమ రవాణా అరికట్టడంపై అవగాహన శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజ్వల ఎన్‌జీఓ ప్రతినిధి

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో అంగనవాడీలకు రెండురోజుల పాటు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన శిక్షణలో మండల పరిదిలోని అంగన్‌వాడీ కార్మికులు హాజరైనారు. ప్రజ్వల ఎన్‌జీఓ ప్రతినిధులు అక్రమ రవాణాను అరికట్టడంలో అవలంభించవలసిన మెలుకువలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమనగల్లు సీడీపీఓ రోజా మాట్లాడుతూ వయస్సు, లింగభేదం లేకుండా మానవ అక్రమ రవాణా సంఘటలను చోటు చేసుకుంటున్నాయని ఆమె తెలిపారు. ఆర్థిక అవసరాలు, అవయవ, లైంగిక స్వలాభం కోసం రవాణా చేసే ఘటనలు అరకట్టవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. మానవ అక్రమ రవాణాపై శిక్షణ పొందిన అంగన్‌వాడీ కార్మికులు ఈ అంశంపై ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యతను స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ పార్వతి, ప్రజ్వల తెలంగాణ టీం సీనియర్ ఫాకల్టీ సురేష్, అనిల్, అంబర్‌సింగ్, మిథాలీరాజ్ తదితరులు ఉన్నారు.

## చంద్రధనలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. చంద్రధన గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ సచివాలయం ఆవరణలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరింపలేదు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవి ష్కరించేందుకు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం దళిత బహుజ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.దీంతో విగ్రహావిష్కరణకు పోనుకోగా ఎన్నికల కోడ్ రావడంతో పలువురు పార్టీల జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు వెనక్కితగ్గారు. దీంతో గ్రామగ్రామంలోని ఉపాధ్యాయులు ఇరుసు రామకృష్ణతోపాటు దళిత బహుజన నాయకులు పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు.

## తలకొండపల్లి గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బోళ్ల యాదగిరి

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘకార సంఘం ఎన్నికలను ఎన్నికల అధికారి వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. తలకొండపల్లి గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బోళ్ల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా నూకం శ్రీరాములు సెక్రటరీ ఈసారి బాలకృష్ణ డైరెక్టర్స్‌గా శ్రీరాములు హరీష్ శ్రీనివాసులు కృష్ణయ్య నాగరాజు శంకర్‌తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలయ్య నర్సింహ శ్రీకాంత్ యాదయ్య గట్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : డిఇవో

**కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరని డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరు పల్లి మండల పరిధిలోని మంగోల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులు వి.కిష్టారెడ్డి ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో మనం చేసిన సేవలు ఎప్పటి కి ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి సేవలంది స్తున్న సమయంలో చేసిన సేవల వల్లే మంచి,చెడు గుర్తింపు వస్తుందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఒ పి. శ్రీనివాస్‌రెడ్డి. అ పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం, బందారం హెచ్‌ఎం రామచంద్రం. ఉపాధ్యాయుడు ధన్‌గర్ వెంకటయ్య పాల్గొన్నారు.



## మల్లు రవి ఆధ్వర్యంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి నివాసంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లురవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా తనను అధిష్టానం ఎంపిక చేసిందని, అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని అందుక ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృత నిశ్చయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మల్లురవికి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిత్తరంజన్‌దాస్ మాట్లాడతూ కొని అనివార్య కారణాలవల్ల ఇటీవల బిజెపి పార్టీలోకి వెళ్లడం జరిగిందని పార్టీలో నాకు సరైన గౌరవం లేనందున ఈ రోజులు తన సొంతగూటికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## బిఆర్ఎస్‌పార్టీలో చేరిన బిఎస్పీ నాయకులు



**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బండగల చందు ఆధ్వర్యంలో కొంత మంది బిఎస్పీ రాష్ట్రనాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వగృహంలో హైదరాబాద్‌లో వారి సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బిఎస్పీ నాయకులు బీఎస్పీ కలకుర్తి నియోజవర్గ అధ్యక్షులు బండగల్ల చందు మరియు అసెంబ్లీ అద్వాజైర్ కొమ్ము కిరణ్ వెల్దండ మండల ఇన్‌చార్జి దుబ్బల భాస్కర్ మాడుగుల మండల ఇంచార్జి బద్దిరాజు ఆమనగల్లు మండల అధ్యక్షుడు కుప్పు మహేష్ తలకొండపల్లి మల్లేష్ సీనియర్ నాయకులు బాలరాజు బారీ ఎత్తున యువకులను ఆర్ఎస్పీ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## కొండ విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించుకుందాం

### మోదీ నాయకత్వాన్ని బలపరచాలి : సంగీతారెడ్డి



**శంషాబాద్, మార్చి 27 ప్రభాతవార్త** బిజెపి చేవెళ్ల లోకసభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమని సంగీతారెడ్డి బుధవారం శంషాబాద్‌లోని ముచ్చింతల్‌లో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. గ్రామంలోని మహిళా చిరువ్యాపారులను ఆమె కలిసి కేంద్ర ప్రభుత్వం చిరువ్యాపారులకు అందిస్తున్న రుణాల గురించి వివరించారు. కమలం గుర్తుపై ఓటువేసి బిజెపిని గెలిపించాలని సూచించారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపఇంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ముచ్చింతల సర్పంచ్ వడ్డే సుజాత మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య మాజీ ఎంపిటిసి వడ్డే చంద్రయ్య బిజెపి నాయకులు గండు రాజు బీజెపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి



**శంషాబాద్, మార్చి 27 ప్రభాతవార్త** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను, స్కాలర్షిప్లను వెంటను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శంషాబాద్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ కార్యదర్శి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓటు హాక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 27,(ప్రభాతవార్త):** ఓటు హాక్కును కలిగివున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హాక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు జగదీశ్వర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండినవారు తప్పని సరిగా ఓటు హాక్కును పొందాలని అన్నారు. ఓటు హాక్కు కలిగిగి ఉన్న వారు తప్పని సరిగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హాక్కు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప వరంలాంటిదని పెర్కొన్నారు. ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సిసి రమేష్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణంకు దాతల విరాళం

**చేవెళ్ల, మార్చి 27 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న గుడి నిర్మాణానికి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డిలు కలిసి రూ.30లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో సత్కరించి, మల్లన్న స్వామి కృప ఎల్లప్పుడు వారిపై ఉండాలని ఆ స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దాతలు మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డిలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

# ఇండియాను లౌకిక, డెమోక్రాటిక్ దేశంగా కాపాండింది కాంగ్రెస్ పార్టీయే

### రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 16 స్థానాలు గెలుచుకుంటాం : కాంగ్రెస్ పార్టీ ఎపి అభ్యర్థి మల్లురవి

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** రాబోయే లోకసభ ఎన్నికల్లో భారతదేశంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 16 స్థానాలు గెలుస్తామని మాజీ ఎంపి, ప్రస్తుత నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మల్లురవి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిదిలోని సంగాయిపల్లి గేటు సమీపంలో గల ఫామ్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నాగేష్‌తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి తన గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ భారతదేశంలో లౌకిక ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందటే కాంగ్రెస్ పార్టీ చేసిన పనితనమే అన్నారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న నరేంద్రమోడీ ధనవంతుల పక్షాన పని చేస్తున్నాడని పేదల మరింత పేదలుగా, ఉన్నతవర్గాలు మరింత ఉన్నత వర్గాలుగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. తలకొండపల్లి మండలం పరిధిలో చంద్రధన్ గ్రామంలో నూతనంగా ఏర్పా



టు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉన్నందున వచ్చినప్పటికీ ఎన్నికల కోడ్ మూలంగా అక్కడికి వెళ్లలేదని అయినా అంబేద్కర్‌ను అన్ని రంగాలో కాంగ్రెస్‌పార్టీ ప్రోత్సహించినట్లు మల్లురవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డినారాయణరెడ్డి, వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే నాగేష్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దోకూరి ప్రభాకర్‌రెడ్డి మోహన్‌రెడ్డి వస్పుల జంగయ్య గుర్రం కేశవులు ఎపిటిసిలు రమేష్ అంబాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### ఐసీడీఎస్ సీడీపీవో శోభారాణి

**షాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో శోభారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికి సరిపడ పౌష్టికాహారం తీసుకో వాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు ప్రభుత్వం అంది స్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూప ర్‌వైజర్లు రమాదేవి, సృజన, అంగన్‌వాడీ టీచర్లు శకుంతల, విజయలక్ష్మి, మీన, సౌభాగ్య, గర్భిణులు, బాలింతలు తదితరులు ఉన్నారు.

## జనహిత సేవ సమితి సేవలు అమోఘం

### చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కాంచనలత



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

**చేవెళ్ల,మార్చి 27 ప్రభాతవార్త :** జనహిత సేవ సమితి సేవలు అమోఘమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కాంచనలత అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేవెళ్లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం జనహిత సేవ సమితితో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 సమన్వయం చేసుకుని బ్లెడ్ గ్రూప్,హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. దీనిలో చేవెళ్ల ప్రభుత్వ విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మందులను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంచనలత మాట్లా డుతూ...ఈ వైద్య శిబిరం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. అందరు ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని అన్నారు. జనహిత సేవ సమితి నరసింహా మూర్తి మాట్లాడుతూ...ఉచిత వైద్య శిబిరం ద్వారా పేద విద్యార్థులకు వైద్యాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. దీనికి ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 చేవెళ్ల సేవలు అభినందనీయమన్నారు. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకులు అనురాధ, షేక్ మహబూబ్, రవీంద్రన్, మల్లయ్య, వైష్ణవి, సతీష్, రవీందర్, శకుంతల, వెంకటేశ్వర్లు, వీరేశం పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతీరావు పూలే వందనాలు వీడియో సాంగ్ ఆవిష్కరణ

## మహనీయుల బాటలో పయనిద్దాం

### జ్యోతిరావు పూలే వందనాలు వీడియో ఆవిష్కరణలో వక్తలు

### యూట్యూబ్‌లో బిఆర్ క్రియేషన్ సాంగ్ అప్లోడ్

మొయినాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: మారుతున్న సమాజానికి అనుకూలంగా సోషల్ మీడియా ప్రభావితం చేస్తున్న సందర్భంలో కనుమరుగవుతున్న మహనీయుల చరిత్రను నేటి యువతరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డు ఐఏఎస్ అధికారి మూర్తి కె, కే.రాజా, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో ఆర్డినేటర్ ఎస్.వరుణ్‌కుమార్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు ఆధ్వర్యంలో రూపొందించిన మహాత్మాజ్యోతిరావు పూలే వందనాలు వీడియో సాంగ్‌ను హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న శాంతిచక్ర ఇంటర్నేషనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వీడియో సాంగ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న మహనీయుల చరిత్రను నేటి తరం యువతకు ఆదర్శం కావాలనే ఉద్దేశ్యంతో ఆనాడు వారు చేసిన పోరాటాన్ని ఒక పాట రూపంలో సమాజం ముందుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్ర నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, సమత సైనిక్ దళిత రాష్ట్ర అధ్యక్షుడు మాల రవీందర్, ఉస్మానియా యూనివర్శిటీ జేఏసి చైర్మన్ మందాల భాస్కర్, ప్రముఖ కవి, గాయకులు నేర్నాల కిషోర్, ప్రమోద్‌కుమార్, బిఎస్పీ రాష్ట్ర నాయకుడు డప్పు నర్సింగరావు, ఉప్పరి శ్రీనివాస్, అప్పలరాజు, రచయిత పుట్ట శ్రీనివాస్, డైరక్టర్ అభిషేక, జంగమేకగూడెం, భిక్షపతి యాదవ్, వినయ్‌కుమార్, ప్రీతం శ్రీకాంత్, కుమ్మరి జనార్ధన్, గుర్రాల భాస్కర్, బొంపల్లి ప్రవీణ్, జె.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి దిలీప్‌చంద్ర బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలువుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో బారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ దంపతులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## శ్రీనిరంజన మఠంలో ఘనంగా ఆరాధనోత్సవాలు



భక్తులకు ప్రవచనాలు అందిస్తున్న మఠం పీఠాధిపతులు



స్వామివారి పల్లకి సేవా

**కొడంగల్,మార్చి27 ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని శ్రీజగద్గురు నిరంజన మఠంలో బుధవారం వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అద్వర్యంలో శ్రీబసవలింగేశ్వర స్వామివారి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.కాశీ జగద్గురు వేద పాఠశాల కిషన్‌నగర్ షాద్‌నగర్ పురోహితులు మల్లిఖార్జున స్వామి, మఠం విజయ్‌కుమార్,గడ్డం చంద్రశేఖర్, శ్రీశైల వేద పాఠశాల మహేష్‌కుమార్,వీరశైవ లింగా యత్ సభ్యులచే స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. పాలు,పెరుగు, తేనే,నెయ్యి,చక్కెర,గంధం తదితర సుగంధ ద్రవ్యాలతో రుద్రాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆరాధనోత్సవాల్లో భాగంగా శ్రీస్వామివారికి బిల్వార్చన, శివాష్టకం, రుద్ర, నమక, చమక అధ్యాలతో వేదమంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు దూపదీప నైవేద్యాలు సమర్పిస్తు స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం మఠంలో స్వామివారి ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ లింగాయత్ సంఘం సభ్యులు, తాండూర్ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సంస్కృతి సాంప్రదాయాలతో ధర్మాన్ని పరిరక్షించాలి

### మఠం పీఠాధిపతులుశ్రీసిద్ధలింగ మహాస్వామి

సమాజం అభివృద్ధి సాధించాలంటే సంస్కృతి సాం ప్రదాయాలతో ధర్మాన్ని పరిరక్షించడంతోనే సాధ్యమవుతుందని కొడంగల్ జగద్గురు శ్రీనిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్దలింగ మహాస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీజగద్గురు నిరంజన మఠంలో శ్రీబసవేశ్వర స్వామి ఆరాధనోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ప్రవచనాలు అందించారు.ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటిస్తూ దైవారాధన చేయడంతో సాద్యం కానిది ఏది ఉండదని ఉద్బోదించారు.నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని ఆరాధిస్తే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE
IX ADDL. DISTRICT JUDGE:
R.R.DISTRICT: L.B.NAGAR
I.A.No. 841 of 2023
in
I.A.No. 146 of 2022
(old IA No.474/2021)
in
O.S.No. 32 of 2018

**Between**
Koothuru Ruthamabari
..**Petitioner/plaintiff**
**And**
Koothuru Narsimulu and others
..**Respondents/Defendants**

**To**
R11. Hymath S/o.late Mohd.Jahangir Sab, Aged about 48 years, Occ: Business, R/o.Mokila village, Shankarpally Mandal, R.R.District

Take notice that the petitioner/plaintiff herein has filed the main suit for Partition and separate possession against you and others while pending the above case, the defendant No.10 died as such the Petitioner filed the above I.A.No.841 of 2023 in I.A.No.146 of 2022 in O.S.No.32 of 2018 for impleading you as defendant No.11 in the above case as legal representative of the deceased Respondent/ Defendant No.10. The said I.A. is posted to 20-04-2024 for your appearance and filing counter. Hence you are hereby directed to appear before this Hon'ble Court on 20-04-2024 at about 10:30 a.m. by person or through an Advocate failing which the matter will be decided in your absence.

**//BY ORDER OF THE HON'BLE COURT//**
**G.LAVA KUMAR**
**G.MALLESH YADAV**
**G.L.SREENIVASA RAO**
**CH.LINGAM GOUD**
**Advocates,**
Hyderabad
Counsel for the Petitioners



నియామక పత్రం అందజేస్తున్న డిసిఓ దాత్రి దేవి

## ఉప్పరిగూడ సొసైటీ చైర్మెగా పాండురంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన పాండురంగారెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. బుదవారం ఉప్పరిగూడలోని సొసైటీ కార్యలయంలో ప్రమాణస్వీకారం చేసారు. డిసిఓ దాత్రీ దేవి ఈ ఎన్నిక నిర్వహించి వీరికి నియామక పత్రాలు అందజేసారు. మొత్తం 13 మంది సభ్యులు హాజరయ్యారు. గత నెల 22న అవిశ్వాసానికి సంబంధించి జరిగిన సమావేశంలో బిఆర్ఎస్‌కు చెందిన ఛైర్మెన్ సుదర్శన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ క్యామ శంకర్‌లకు వ్యతిరేఖంగా 11మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నప్పటికి హైకోర్టు స్టే కారణంగా ఫలితాలు ప్రకటించలేదు. కాగా ఈనెల 21న కోర్టు స్టే తొలగిపోవడంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పాండురంగారెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డిలు ఎన్నిక కావడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

## జాబ్ మేళాలో 65 మందికి ఉద్యోగాలు



జాబ్ మేళాలో విద్యార్థులు, చిత్రంలో ఉపాధ్యాయులు,నవతా ట్రాన్స్ పోర్టు ఆర్గనైజేషన్ సభ్యులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుదవారం నవతా ట్రాన్స్ పోర్టు ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన జాబ్ మేళాలో 65 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారు. ఈ జాబ్ మేళాలో ఇంటర్ డిగ్రీ పూర్తయిన విద్యార్థులతో పాటు డిగ్రీ చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఇంటర్వ్యూలో 65 మంది అర్హత సాదించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ప్రభ మాట్లాడుతూ..ఈ జాబ్ వేళాను నిర్వహించిన నవతా ట్రాన్సి పోర్టు ఆర్గనైజేషన్ వారికి ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. అదేవిదంగా సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాదించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జాబ్ వేళాలలో నిరుద్యోగ యువత తమ స్వశక్తితో ఎదిగి, ఆర్థికంగ బలపడటంతో.. పైచదువులు చదవడానికి తల్లిదం డ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. భవిష్యత్తులో ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నవతా ట్రాన్సి పోర్టు ఆర్గనైజేషన్ ఎల్. బాలకిషన్, బి. శ్రీధర్, టికెసి సమన్వయకర్త విజయలక్ష్మి, కెరియర్ డెవలప్‌మెంట్ సమన్వయకర్త రజిత, ఐక్యూఏసి సమన్వ యకర్త పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగోజి పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మెన్

కొడంగల్,మార్చి27 ప్రభాతవార్త కొడంగల్ పట్టణంలోని సంతలో బుధవారం అంబలి కేంద్రాన్ని మున్సిపల్ ఛైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి కాలం రోజురోజుకు ఎండలు ముదురుతుండడంతో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు అంబలి ఎంతో దాహదపడుతుందని, ఇందు కుగాను పట్టణ,పల్లెవాసులు అంబలి పంపిణీని సద్వినియోగం చే సుకోవాలన్నారు. వేసవిలో అంబలి కేంద్రం వ్యాపారులు,వినియోగదారులకు బాసటగా నిలుస్తుందన్నారు.సంతకు వచ్చేవారికి అంబలి కేంద్రం ఉపశమనం కలిగిస్తుందన్నారు.తన అమ్మమ్మ పార్వతమ్మ దేశ్‌ముఖ్ జ్ఞాపకార్థం ప్రతి ఏడాది వేసవిలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కేవీ. రాజేందర్, లోకూర్తి జయతీర్థాచారి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం



సంతోష్‌ను సన్మానిస్తున్న గ్రామప్రజలు

**బొంరాస్‌పేట్,మార్చి27,ప్రభాతవార్త :** కొడంగల్ బార్ అసోసియోషన్ వైస్ ప్రెసిడెంట్‌గా బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందిన కె సంతోష్ కుమార్ న్యాయవాది ఎన్నుకోవడంతో బుధవారం గ్రామప్రజలు అయనను శాలువ,పూలదండలతో ఘనంగా సన్మానించారు.ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని అయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు

**పటాన్‌చెరు, మార్చి 27,ప్రభాతవార్త:** కార్మికవర్గ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంను గద్దె దించాల్సిన అవసరం ఎంతైన ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్మిక, కర్షక, ప్రజానీకానికి పిలుపుని చ్చారు. బుధవారం పటాన్‌చెరులోని శ్రామికభవన్‌లో జరిగిన సీపీఎం కార్య కర్తల సమావేశంలో జయరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడం కోసమే ఢీల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్‌చేశారన్నారు. ఢిల్లీతోపాటు పక్క రాష్ట్రం లోనూ ఆప్ అధికారంలో ఉండి పక్కలో బల్లెంల అడ్డుగా ఉన్నదనే సాకుతో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దారుణమన్నారు. రామ జన్మభూమి పేరుతో ప్రజల్లో వైషమ్యాలు పెంచుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారని, న్యూస్‌క్లిక్ సంస్థ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయడాన్ని తప్పు పట్టారు. ఈడి, సిబిఐలను తమ జేబు సంస్థలుగా బిజెపి వాడుకుంటుందని విమర్శించారు. నార్త్ఇండియాలో బిజెపికి ఎక్కువ సీట్లు రావడానికి అవకాశం లేదని, మతం సెంటిమెంట్ బిజెపి తిసుకోస్తుందని దుయ్య బట్టారు. దీన్ని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోలేక పోతుందో చెప్పాలన్నారు. దేశంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలేదన్నారు. అందుకోసం బిజెపికి ఎక్కువ సిట్లు రావడానికి అవకాశం లేదన్నారు. ఇండియా కూటమికి ఎక్కువ సిట్లు రావడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కే రాజయ్య, సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి వాజీద్‌అలీ, కమిటి సభ్యులు నాగేశ్వరరావు, పాండురంగా రెడ్డి, బివిఆర్‌కే రాజు, వెంకట్‌రామ్‌రెడ్డి, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

## 29న సిద్దిపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేటలో ఎ ంపి ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 29న మధ్యా హ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని కొ ండమల్లయ్య గార్డెన్‌లో 3 వేల మందితో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ మండల, పట్టణ నాయకత్వం సమన్వయంతో పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశంకు తరలివచ్చేల చూడాలన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సంఘం ఛైర్మన్ డా.ఆర్.మదుకర్‌రెడ్డి,పాల్గొన్న వైస్‌ఛైర్మన్, డైరక్టర్లు,సిఇఓ, రైతులు

## లాభాల బాటలో శామీర్‌పేట సొసైటీ

### శామీర్‌పేట రైతు సేవా సహకారసంఘం ఛైర్మన్ మదుకర్‌రెడ్డి

### పైలెట్ ప్రాజెక్టు కింద ఈ సొసైటీ ఎంపిక

శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త శామీర్‌పేట వ్యవసాయ (రైతు) సేవా సహకార సంఘం అందరి సహకారంతో లాభాల బాటలో నడుస్తుందని, మూడున్నర ఏళ్లలో పలు అభివృద్ధి పనులు చేపట్టి సంఘ సభ్యులకు వివిధ రకాలుగ సేవలు అందిస్తున్నామని శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్,డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్ డా.రామిడి మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం 41వ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ మధుకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సంఘ సర్వసభ్య సమావేశంలో 2023-2024సంవత్సరం అర్ధ వార్షిక నివేధికను సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టారు. గత 2022-2023 సంవత్సరంలో చేపట్టిన పరపతి, పరపతేత వ్యాపారాలలో రూ.14,41,874 లాభాలను ఆర్జించినట్లు తెలిపారు. అదే విధంగ 2022-2023 ఆడిటు అయిన లెక్కల ప్రకారం సంఘం 22లక్షల22వేల419 రూపాయల లాభాలు ఆర్జించినట్లు సంఘం సిఇఓ వి.నర్సింలు వార్షిక నివేధిక ద్వారా వివరించారు. పలు అంశాలపై సర్వసభ్య సమావేశంలో సంఘ సభ్యులు,పాలకవర్గం వారు చర్చించారు. ఈ సందర్భంగ సొసైటీ ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం వివిధ రకాల రైతు రుణాలు,పంట రుణాలు ఇవ్వటంతో పాటు ఎరువులు రైతులకు అందుబాటు ఉంచి సంఘం ద్వారా విక్రయించటం జరుగుతుందని శామీర్‌పేటతో పాటు అలియాబాద్, మూడుచింతలపల్లిలోను ఎరువులు విక్రయించటానికి రైతులకు సౌకర్యం ఉండటానికి ఏర్పాటు చేశామన్నారు. సుమారు 2కోట్ల రూపాయల నిధులతో సంఘం గోదాములు, వివిధ రకాల నిర్మాణాలు చేపట్టటం జరిగిందన్నారు. మూడుచింతలపల్లిలోనూ సంఘ భవనాలు, గోదాముల నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగ రాష్ట్ర వ్యాప్తంగ ఉన్న సంఘాలలో శామీర్‌పేట సొసైటీ కూడ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాబడిందని సంతోషంగ ఉందని, రైతులకు మేలు జరుగనుందన్నారు. రైతులకు పంట సాగు కోసం డ్రోన్ పద్దతిలో ఎకరాకు రూ.600లకే మందుల స్ప్రే చేయటం జరుగుతుందన్నారు. శామీర్‌పేట సంఘం పోతారం, బొమ్మరాసిపేట్‌లో వాడటం జరిగిందని మంచి ఫలితాలు రావటం జరిగిందన్నారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేసి సంఘం ద్వార రైతు సభ్యులకు సేవలు అందించటం జరిగిందని ఛైర్మన్ మధుకర్‌రెడ్డి తెలిపారు. సంఘ పాలకవర్గం,సభ్యుల, అధికారుల అందరి సహకారంతో మరింత అభివృద్ది చేయటానికి, సభ్యులకు సేవలు అందించటానికి సహకిరించాలని, సూచనలు చేయాలని వాటిని పరిగణలోకి తీసుకుని ముందుకు వెళతామని ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. సంఘం పురోభివృద్దికి సహకరిస్తున్నందరిని ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో సొసైటీ వైస్‌ఛైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, సంఘం డైరక్టర్లు వి.భూమిరెడ్డి, ఎం.ప్రతాప్‌రెడ్డి,కె.నరేందర్‌రెడ్డి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కె. బిక్షపతి, జె.విష్ణు, డి.బాహుసింగ్‌నాయక్, ఎల్.నర్సింలు,ఎ.చంద్రకళ, సిఇఓ వి.నర్సింలు, పలువురు అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మన్నె జీవన్‌రెడ్డి గెలుపునకు కృషి చేద్దాం

### విలేకరుల సమావేశంలో షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి గెలుపు తథ్యమని షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు రఘు, ఫరూఖ్‌నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయకేతనం ఎగరవేయడం ఖాయమని, జీవన్‌రెడ్డి గెలుపుతో మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి జరుగుతుందని అన్నారు. సామాన్య కార్మికుడిగా తన జీవితాన్ని ప్రారంభించి పారిశ్రామికవేత్తగా ఎదిగి ఎందో మందికి ఉపాధి కల్పిస్తున్న నాయయకుడు జీవన్‌రెడ్డి అని వారు కొనియాడారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ముగ్గురు పోటీ చేస్తున్నారని, వారిలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌లకే పోటీ ఉందని అన్నారు. సామాన్య స్వభావికం కలిగిన నాయకుడు తమ అభ్యర్థి జీవన్‌రెడ్డి అని, తనకు బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డికి అసలు పోలికే లేదని ప్రజాప్రతినిధులు గమనించాలని వారు అన్నారు. పాలమూరు జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో అసలు నవీన్‌రెడ్డి గురించి పెద్దగా తెలియదని ఆయన గ్రామానికి వచ్చి ఇక్కడ పరిస్థితులు పరిశీలిస్తే అభ్యర్థి ఎలాంటి వాడో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో బసవప్ప, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలి



తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే మల్లారెడ్డితో ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ రమాదేవి, కోఆప్షన్ సభ్యురాలు అరుణ

**ఘట్‌కేసర్, మార్చి 27, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని మెజారిటీతో గెలిపించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు సూచించారని మున్సిపల్ నాయకులు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డితో పాటు ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణలు పాల్గొన్నారు. మేడ్చల్‌లో మల్లారెడ్డికి ఎంతమెజారిటీ ఇచ్చారో అన్ని ఓట్లు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కూడా వేయించేలా కృషి చేయాలని కేటీఆర్ కోరినట్లు వారు తెలిపారు. దేశంలో పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరిలో కేసీఆర్ నిలబడ్డారని భావించి అభ్యర్థి గెలుపుకోసం ప్రతికార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.



మైసిగండి మైసమ్మ హుండీ లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

## మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**కడ్తాల్,మార్చి 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో బుధవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఆలయ ఫౌండర్ ట్రస్టు ఛైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 55 రోజుల హుండీ లెక్కింపులో భాగంగా రూ. 903713 (తొమ్మిది లక్షల మూడు వేల ఏడువందలు) రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్, వి. అరుణ్, ముఖ్య అర్చక మాదారం యాదగిరి సిబ్బంది ఎం. బొడియానాయక్, పి. కృష్ణ, బి. చంద్రయ్య, జి. రాములు, జి. దేవేందర్, జి. రమాదవి, ఎస్. శ్రీనివాసులు, ఎం. మహేష్, ఎ. పత్యానాయక్, కె. హర్షవర్ధన్, ఎస్. కృష్ణయ్య, బిబిచారి, డిష శ్రీను, ఆలయ సిబ్బంది, కెనరా బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



మృతుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**కడ్తాల్,మార్చి 27 ప్రభాతవార్త :** కడ్తాల్ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి చనిపోయిన విషయం తెలిసి ఆయన మృతదేహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ భిక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సభవత్ బిచ్యానాయక్, హర్యానాయక్, చేగూరి వెంకటేష్, మల్లేష్‌గౌడ్, సత్యం యాదవ్, సంజీవ్ యాదయ్య, సేవ్య, ఎమ్మెల్యేతో కలిసి మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి మహాగొప్పది

### ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి



టీచర్ గోపాల్‌కిషన్‌రావు పదవీ విరమణతో సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు,నాయకులు

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ వృతి మహాగొప్పదని, ఎంతో మంది విద్యార్థుల భవిషత్‌కు దోహదపడుతారని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ,మాజీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కె.జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్రం ఉపాధ్యాయులు (ఎస్ఎ) ఎం.గోపాల్‌కిషన్‌రావు పదవీ విరమణ సభ జరిగింది. దీనికి మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్‌రెడ్డి, టిపిఆర్‌టియు తెలంగాణ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మోహన్‌రెడ్డి,పలువురు పాల్గొని పదవీ విరమణ చేసిన ఎం.గోపాల్‌కిషన్‌రావును వారి (దంపతులను) సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యను అందించే భాగ్యం ఉపాధ్యాయులకు దక్కుతుందని అన్నారు. ఏళ్ల తరబడిగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేసి విద్యార్థుల్లో, ఆయా ప్రాంతాల్లో మంచి గుర్తింపును ఎం.గోపాల్‌కిషన్‌రావు పొందారని సేవలు అభినందనీయమని అన్నారు. పలువురు ఉపాధ్యాయులు కూడ పదవీవిరమణ పొందిన గోపాల్‌కిషన్‌రావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాప్ర మండల అధ్యక్షులు ఎన్.మల్లేశం, శామీర్‌పేట మండల అధ్యక్షులు ఎం.వెంకటేశం, మాజీ అధ్యక్షులు ఆర్.భూపాల్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు రమేశ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు బి.ఆషారాణి, వి.మాదవి, జి.పుష్పలత, రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని ఆయనను సన్మానించి అభినందనలు తెలియజేశారు. దీనిలో వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో వెనకబడిన మెదక్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 27,ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ టికెట్‌ను వందకోట్లకు అమ్ముకున్నారని బిజెపి పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రఘునందన్‌రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో బిఆర్ఎస్‌కు అభ్యర్థి లేడా, ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్‌రావు తనను, కలెక్షన్ కింగ్ అనడంపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌరాస్తా వద్దకు చర్చకు రావలని రఘునందన్‌రావు సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పాలనలో మెదక్ పార్లమెంట్ ప్రాంతం వెనకబడిందని ఆయన ఆరోపించారు.పటాన్‌చెరువు ప్రాంతంలో హరిష్‌రావు అక్రమంగా మైనింగ్ నిర్వహించారని,త్వరలోనే జైలుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు పులిమామిడిరాజు, సంగమేశ్వర్, ఓదెల మానిక్‌రావు, రాజశేఖర్, రాజు, సుధాకర్‌రెడ్డి, ద్వారక రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అదనపు ఆదాయానికి శిక్షణ అవసరం

### నాబార్డు డిడిఎం సేసిల్ తిమోతిత

**కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అదనపు అదాయం పొందడానికి మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని నాబార్డు డిడిఎం సేసిల్ తిమోతి అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం, చిన్నకిష్టాపూర్ గ్రామాల్లో ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో 20 రోజులపాటు మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందించి అయన మాట్లాడారు. నేర్చుకున్న పనిని నిత్యం ప్రాక్టిస్ చేస్తూ ఉపయోగించుకొని అదాయం సంపాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం, సిసిలు యాకుబ్, నాగరాజు, సిఎ కవిత, రేణుక, మంగ, అ సంస్థ కో అర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కీసరలో తమ పొలాలకు దారి చూపాలని ధర్నా చేస్తున్న రైతులు

## మా పొలాలకు దారి చూపండి

**కీసర,మార్చి27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కీసర గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లకుండా దారిని మూసివేస్తున్నారని బుదవారం ధర్నాకు దిగారు.వివారాల్లోకి వెళితే కీసర గ్రామ రైతులు పెద్దమ్మ చెరువు ఎదురుగా ఫారెస్ట్ భూములను ఆనుకుని ఉన్న పట్టా భూముల్లోకి వెళ్లకుండా దారిని మూసివేయాలని చూశారు.ఫారెస్ట్ భూములను ఆనుకుని పట్టా భూములు ఉండటంతో ఫారెస్ట్ భూమి మధ్యలో నుండి వ్యవసాయ పొలంలోకి రైతులు వెలుతున్నారు.ఇటీవల ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా కీసర అటవీ భూములను దత్తతకు తీసుకుని చెట్లను నాటారు. అయితే ఈ అటవీ భూములను ఆనుకుని పట్టా భూములు కూడా ఉన్నాయి. ఇటీవల ఈ పారెస్ట్‌ని ఏకో ఫారెస్ట్‌గా తీర్చిదిద్దారు.పట్టా భూముల్లోకి వెళ్లకుండా రోడ్డును మూసివేయడానికి వస్తే రైతులు అడ్డుకుని ఆందోళనకు దిగారు.తమకు న్యాయం జరిగే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## రైతులు వర్మి కంపోస్టు తయారీ సాగులో వాడండి



బోగారం గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి మాధవిలత

**కీసర,మార్చి27,ప్రభాతవార్త:** రైతులు వర్మి కంపోస్టు తయారీ సాగులో వాడడం వలన పంట నాణ్యత పెరుగుతుందని రాజేంద్రనగర్ వ్యవసాయ అధికారి మాధవిలత అన్నారు.బుదవారం కీసర క్లస్టరుకు సంబందించి రైతు శిక్షణ కార్యక్రమం బోగారం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి ఇతర పంటల సాగులో సేంద్రీయ ఎరువులు పచ్చిరొట్ట ఎరువులైన జనుమ,జిలగ,పిల్లి పెసర,పచ్చి ఆకు ఎరువులుగా గ్లైరిసిరియా,వెంపతి,సీతాఫలం జిల్లెడు వాడాలని సూచించారు.ఎకరానికి 50 కిలోల ఎస్ఎస్‌పి వేసి కలియదున్నాలన్నారు.అలాగే మట్టి పరీక్షలననుసరించి పోషకాలు నేలకి అందించాలని తెలిపారు.జీవన పురుగు మందులైన సుడోమోనాస్‌తో వరిలో విత్తన శుద్ధి చేసుకుని విత్తనంలో వ్యాపించే తెగుళ్లను అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్‌కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కురుమారియమ్మ ఉత్సవాలు



కీసరలో కురుమారియమ్మను ఊరేగింపుగా తీసుకువెళుతున్న తమిళులు

**కీసర,మార్చి27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కీసర గ్రామ తమిళుల అరాధ్య దైవమైన కురుమారియమ్మ ఉత్సవాలు బుదవారం ఘనంగా ముగిసాయి.పండుగకు ముందు రోజు నది నుండి అమ్మవారి ఘట్టాన్ని తయారు చేసి తీసుకువచ్చిన మూడు రోజులు పూజల అనంతరం ముగింపు రోజు సందర్భంగా అమ్మవారిని నది నిమజ్జనం చేశారు.డప్పు చప్పులతో హోలీ సంబరాలను జరుపుకుని అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెలుతారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా ముగించారు.

## మస్జిద్‌పై ఉన్న మినార్‌ను ధ్వంసం చేసిన దుండగులు

**కొడంగల్,మార్చి 27,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని కుదురుమల్ల గ్రామంలో మంగళవారంరోజు రాత్రి మస్జిద్‌పై ఉన్న మినార్‌ను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. బుధవారంరోజు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డికి కొడంగల్ ఎంఐఎం పార్టీ ఎస్‌బి గుల్షన్ స్థానిక మైనర్టీ నాయకులు,ముస్లిం సోదరులతో కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..కుదురుమళ్ళ గ్రామంలో ఉన్న ఏకైక మస్జిద్‌పై మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు మినార్‌ను ధ్వంసం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మినార్‌ను ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి, డిఎస్‌పి కరుణాకర్‌రెడ్డిల దృష్టికి తీసుకెల్లగా,వారు సానుకూలంగా స్పందించి త్వరలో నిందితులను పట్టుకొని చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎంఐఎం పార్టీ ఎస్‌బి గుల్షన్,హాఫీజ్ అబ్దుల్ కరీం,షేక్ రోమాన్,ఎండి సర్‌టాజ్ హుస్సేన్,ఎండి రహీం,ఎండి షేక్ అహ్మద్,ఎండి శంషీర్,ఎండి ముర్తాజా,ఎండి అజార్,ఎండి అబ్బూ, ఎండి అమీర్,ఎండి ఫీరోజ్,ఎండి అదిబ్,ఎండి అర్షద్,ఎండి అలీమ్ సయ్యద్ అర్షద్ అలీజాద్రి నాయకులతో పాటు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పోయిన చరవాణి లభ్యం- బాధితులకు అప్పగింత

**చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త:** మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన రమేష్, మహేష్ కొన్ని నెలల క్రితం బస్సులో ప్రయాణి స్తుండగా గుర్తుతెలియని దొంగలు వారి చరవాణిలను దొంగిలించారు. సీఈఐఆర్‌లో వారు దరఖాస్తు చేసుకోగా పోయిన చరవాణిలను తెప్పించి వారికి ఎస్ఐ నారాయణగౌడ్ అందించారు. చరవాణిలు పోయిన వెంటనే సీఈఐఆర్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. చరవాణిలను తిసుకురావడానికి కృషిచేసిన కానిస్టెబుల్ రాజశేఖర్‌ను ఎస్ఐ నారాయణగౌడ్ అభినందించారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గౌడ సంఘం నాయకులు

**కొమురవెల్లి, మార్చి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు 43 మందితో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ జన గామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేసిందన్నారు. మిగతా 2 గ్యారెంటీలను త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు 10 ఏళ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేసి చూపించిందన్నారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ కుటుంబానికి చెందిన నలుగురు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని అరోపించారు.కొమురవెల్లి మండల ఇంచార్జి మహాదేవుని శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజుగౌడ్ తదితరులు మాట్లాడారు. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం